# 28

# పాప ఫలితమును అనుభవించిన ఐదుగురు రాజులు

## ఇశ్రాయేలు రాజులైన షల్లూము, మెనహేము, పెకహ్యా, పెకహు మరియు హోషేయా

## (2 రాజులు 15-17)

చివరి సంవత్సరాలలో ఇశ్రాయేలు ప్రయాసపడుతూ ఉండగా, ఉత్తర రాజ్యం మీద ఐదుగురు రాజులు పరిపాలన సాగించారు. ప్రతి ఒక్కరూ వారి ముందున్న రాజుల యొక్క పాప ఫలితాన్ని, అనుభవిస్తూ, తమ సొంత తప్పిదాల ద్వారా దేశం యొక్క నాశనానికి మరియు చివరి పతనానికి వారితో కలిసి సహకరించారు. ఇశ్రాయేలు చివరి ఐదుగురు రాజుల పరిపాలనను మనం క్లుప్తంగా ఆలోచన చేద్దాము అప్పుడు పాపం యొక్క భయంకరమైన ఫలితాలను మనం జ్ఞాపకముంచుకొన వచ్చును.

### ఐదుగురు రాజుల సంగ్రహము

ఇశ్రాయేలు యొక్క చివరి ఐదుగురు రాజులెవరు మరియు వారి పరిపాలనను గూర్చి బైబిలు మనకు ఏమి చెబుతుంది? వారి చరిత్రలు 2 రాజులు 15-17లో కనిపిస్తాయి.

**షల్లూము, ఒక నెల రాజు**

ఐదుగురిలో మొదటివాడు షల్లూము, పదిహేనవ ఇశ్రాయేలు రాజు.[1] షల్లూమును గూర్చి మన ఉపోద్ఘాతపు వాక్యము, తన ముందున్న రాజును అతను చంపాడు: "యాబేషు కుమారుడైన షల్లూము అతని మీద కుట్రచేసి, జనులు చూచుచుండగా అతని మీద పడి అతనిని చంపి అతనికి మారుగా రాజాయెను" (2 రాజులు 15:10). తరువాత రెండవ రాజులు మనకు ఈ విధంగా చెబుతుంది:

> యూదా రాజైనా ఉజ్జియా యేలుబడిలో ముప్పది తొమ్మిదవ సంవత్సరమందు యాబేషు కుమారుడైన షల్లూము ఏలనారంభించి షోమ్రోనులో నెల దినములు ఏలెను. గాదీ కుమారుడైన మెనహేము తిర్సాలోనుండి బయలుదేరి షోమ్రోనునకు వచ్చి షోమ్రోనులో నుండు యాబేషు కుమారుడైన షల్లూము మీద పడి అతని చంపి అతనికి మారుగా రాజాయెను. షల్లూము చేసిన ఇతర కార్యములను గూర్చియు, అతడు చేసిన కుట్రను గూర్చియు ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది (2 రాజులు 15:13-15).

షల్లూము క్లుప్త పాలన హింసతో ప్రారంభించబడి, అదే పద్ధతిలో ముగింపబడినది. రాజవుటకు అతడు చంపాడు, ఆ స్థానాన్ని భర్తీ చేయుటకు మరొకరు ఇతనిని చంపారు.

## మనహేము, భయంకరుడైన రాజు

ఇశ్రాయేలు చివరి దినాల యొక్క కథ కొనసాగుతుండగా, షల్లూమును చంపుట ద్వారా ఇశ్రాయేలుకు పదహారవ రాజైన మెనహేము[2] తరువాత "మెనహేము రాగా తిప్సహు పట్టణమువారు తమ గుమ్మములు తీయలేదు గనుక అతడు వారినందరిని హతము చేసి, తిర్సాను దాని చేరువ గ్రామములన్నిటిని కొల్లపెట్టి అచ్చట గర్భిణులందరి గర్భములను చింపెను" (2 రాజులు 15:16) అని మనం తెలుసు కొంటాము. తరువాత గ్రంథము క్రింది మాటలతో మెనహేము పరిపాలనను సంక్షేపిస్తుంది.

> యూదా రాజైన అజర్యా యేలుబడిలో ముప్పది తొమ్మిదవ సంవత్సరమందు గాదీ కుమారుడన మెనహేము ఇశ్రాయేలువారిని ఏలనారంభించి షోమ్రోనులో పది సంవత్సరములు ఏలెను. ఇతడును తన దినములన్నియు ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము చేసిన పాపమును విడువక అనుసరించుచు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను.
>
> అష్షూరు రాజైన పూలు[3] దేశము మీదికి రాగా, మెనహేము తనకు రాజ్యము స్థిరపరచునట్లుగా పూలు చేత సంధిచేయించుకొనవలెనని రెండు వేల మణుగులు వెండి పూలునకు ఇచ్చెను. మెనహేము ఇశ్రాయేలులో భాగ్యవంతులైన గొప్ప వారిలో ప్రతి మనిషి యొద్దను ఏబదేసి తులముల వెండి వసూలుచేసి యీ ద్రవ్యమును అష్షూరు రాజునకిచ్చెను గనుక అష్షూరు రాజు దేశమును విడిచి వెళ్లిపోయెను. మెనహేము చేసిన ఇతర కార్యములను గూర్చియు, అతడు చేసిన దానినంతటిని గూర్చియు ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది. మెనహేము తన పితరులతో కూడ నిద్రించిన తరువాత అతని కుమారుడన పెకహ్యా అతనికి మారుగా రాజాయెను (2 రాజులు 15:17-22).

మనహేము ఇశ్రాయేలు చివరి రాజులందరిలో సమర్థుడుగా కనిపిస్తాడు – కనీసం, అతడు తన పరిపాలనను అందరికంటె ఎక్కువ (సుమారు పది సంవత్సరములు) నిలుపుకోగలిగాడు. ఇతరులందరికంటె భిన్నంగా అతడు సహజంగా మరణించాడు. తన అధికారాన్ని నిలుపుకొనుటకు అతడుపయోగించిన సాధనం, అమోఘమైనప్పటికి, కొంచెము న్యాయమైనదే: తనకవిధేయులైన ప్రజలను క్రమములో పెట్టుటకు భయంకంపితమైన యుక్తులు ఉపయోగించాడు. అతడు "గర్భిణితో ఉన్న స్త్రీలతో సహా" తన శత్రువులను వధించాడు; అష్షూరు రాజు యొక్క సహాయాన్ని పొందుటకు అతడు కప్పము చెల్లించాడు; అష్షూరుకు చెల్లించుటకు ఇశ్రాయేలులో "గొప్ప వారికి" పన్ను విధించాడు.

## పెకహ్యా, తన అధిపతి ద్వారా చంపబడిన రాజు

పదిహేడవ రాజుగా ఇశ్రాయేలను పరిపాలించిన రాజు మెనహేము కుమారుడైన పెకహ్యా[4] ఇతను మాత్రమే వారసత్వంగా తన తండ్రి నుండి రాజ్యాన్ని పొందాడు. ఇతని పరిపాలనను గూర్చి రెండవ రాజులు క్రింది సమాచారాన్ని ఇస్తుంది:

> యూదా రాజైన అజర్యా యేలుబడిలో యేబదియవ సంవత్సరమందు మెనహేము కుమారుడైన పెకహ్యా షోమ్రోనులో ఇశ్రాయేలు వారిని ఏలనారంభించి రెండు సంవత్సరములు ఏలెను. ఇతడును ఇశ్రాయేలు వారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబము చేసిన పాపములను విడువక అనుసరించుచు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను. ఇతని క్రింద అధిపతియు రెమల్యా కుమారుడునైన పెకహు కుట్రచేసి, తన

యొద్దనున్న గిలాదీయులైన యేబదిమందితోను, అర్గోబుతోను, అలీహేనుతోను[5] కలిసికొని షోమ్రోనులో నున్న రాజనగరులోని అంతఃపురమందు అతని చంపి, పెకహ్యాకు మారుగా రాజాయెను. పెకహ్యా చేసిన ఇతర కార్యములను గూర్చియు, అతడు చేసిన దానినంతటిని గూర్చియు ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథముందు వ్రాయబడియున్నది (2 రాజులు 15:23–26).

అతడు తన తండ్రినుండి రాజ్యాన్ని పొందినప్పటికి, పెకహ్యా రాజిరకములో కొనసాగలేక పోయాడు. రెండు సంవత్సరముల తరువాత, రాజ్య విప్లవములా కనిపించిన పరిస్థితిలో పెకహు ద్వారా చంపబడ్డాడు; యేబదిమంది గిలాదు యుద్ధవీరులతో కలిపి పెకహు రాజును పదవీభ్రష్టుడును చేయాలను కొన్నాడు కాబట్టి, అది రాజ్య విప్లవంలా కనిపించింది (2 రాజులు 15:25).

### పెకహు, రెండు రహస్య హత్యల మధ్య పరిపాలించిన రాజు

పెకహు,[6] ఇశ్రాయేలు పద్దెనిమిదవ రాజు, ఇతరులతో కలిసి రాజైన పెకహ్యాను కుట్ర చేసి చంపి, అతను రాజయ్యాడు. చివరకు, అతనే రహస్యంగా హత్య కావింపబడ్డాడు. అతని పాలనను గూర్చి మనమిలా చదువుతాము:

యూదా రాజైన అజర్యా యేలుబడిలో యేబదిరెండవ సంవత్సరమందు రెమల్యా కుమారుడైన పెకహు షోమ్రోనులో ఇశ్రాయేలును యేలనారంభించి ఇరువది సంవత్సరములు ఏలెను. ఇతడు ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము చేసిన పాపములను విడువక అనుసరించుచు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను.

ఇశ్రాయేలు రాజైన పెకహు దినములలో అష్షూరు రాజైన తెగ్లత్పిలేసెరు వచ్చి ఈయోను పట్టణమును, అబేల్బేత్మయకా పట్టణమును, యనోయహు పట్టణమును, కెదెషు పట్టణమును, హాసోరు పట్టణమును, గిలాదు దేశమును, గలిలయ దేశమును, నఫ్తాలీ దేశమంతయును పట్టుకొని అచ్చట నున్నవారిని అష్షూరు దేశమునకు చెరగా తీసుకొని పోయెను. అప్పుడు ఏలా కుమారుడైన హోషేయ ఇశ్రాయేలు రాజును రెమల్యా కుమారుడునైన పెకహు మీద కుట్రచేసి, అతని మీద పడి అతని చంపి, యూదా రాజైన ఉజ్జియా కుమారుడైన యోతాము ఏలుబడిలో ఇరువదియవ సంవత్సరమున అతనికి మారుగా రాజాయెను. పెకహు చేసిన ఇతర కార్యములను గూర్చియు, అతడు చేసిన దానినంతటిని గూర్చియు ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది (2 రాజులు 15:27–31).

ఇతని పాలనలో పెకహు యూదాను ఎదిరించుటకు సిరియా రాజైన రెజీనుతో సైన్యములో చేరాడు. దక్షిణ రాజ్యములో వారు అనేక విజయాలు పొందినప్పటికి (2 దినవృత్తంతములు 28:5, 6 చూడు), యెరూషలేమును వశపరచుకొనుటలో వారు విజయులు కాలేదు (2 రాజులు 15:37; 16:5; మరియు చూడు యెషయా 7:1–9).

రాజవుటవలన, అష్షూరు రాజు బందకములలో నుండి ఇశ్రాయేలును విడిపించు సామర్థ్యం వస్తుందని పెకహు ఆలోచించినట్లయితే, అతనికి నిరాశే మిగిలింది; ఎందుకంటె, అతని పాలనలోనే ఇశ్రాయేలులో కొన్ని ప్రాంతాలు అష్షూరు వశమైనవి. కొన్ని విజయాలు ఉన్నప్పటికి, రాజ్యము తగ్గింపబడి, చివరకు అతనే రహస్య హత్య కావింపబడి అతనిపాలన అంతమయింది.

### హోషేయ, షోమ్రోను పతనము చూచిన రాజు

హోషేయ,[7] ఇశ్రాయేలీయుల చివరి రాజు – ఉత్తర రాజ్యపు పందొమ్మిదవ రాజు – అతని ముందున్న పెకహును హత్య చేయుట ద్వారా హింసతో ఇతని పాలన ప్రారంభమయినది. అతను అష్షూరు రాజుచేత పట్టుబడినప్పుడు, ఇశ్రాయేలు రాజ్యము నాశనము చేయబడినప్పుడు, మరియు ఉత్తర రాజ్యపు ప్రజలు అష్షూరుకు చెరగొని పోబడినప్పుడు, ఆ హింస అంత మయింది. రెండు చిన్న పేరాగ్రాపులలో ఈ విషాధకరమైన వృత్తాంతం వివరాలేమి లేకుండ చెప్పబడినది:

> యూదా రాజైన ఆహాజు యేలుబడిలో పండ్రెండవ సంవత్సరమందు ఏలా కుమారుడైన హోషేయ షోమ్రోనులో ఇశ్రాయేలును ఏలనారంభించి తొమ్మిది సంవత్సరములు ఏలెను. అతడు తన పూర్వికులైన ఇశ్రాయేలు రాజులు చెడుతనము చేసినంతమట్టుకు చేయక పోయినను, యెహోవా దృష్టికి చెడుతనమే జరిగించెను. అతని మీదకి అష్షూరు రాజైన షల్మనేసెరు యుద్ధమునకు రాగా హోషేయ అతనికి దాసుడై పన్ను ఇచ్చువాడాయెను. అతడు ఐగుప్తు రాజైన సో నొద్దకు దూతలను పంపి, పూర్వము తాను ఏటేట ఇచ్చుచు వచ్చినట్లు అష్షూరు రాజునకు పన్ను ఇయ్యక పోగా, హోషేయ చేసిన కుట్ర అష్షూరు రాజు తెలిసికొని అతనికి సంకెళ్లు వేయించి బందీ గృహములో ఉంచెను.
>
> అష్షూరు రాజు దేశమంతటి మీదికిని షోమ్రోనును ముట్టడించెను. హోషేయ ఏలుబడిలో తొమ్మిదవ సంవత్సరమందు అష్షూరు రాజు షోమ్రోను పట్టణమును పట్టుకొని ఇశ్రాయేలువారిని అష్షూరు దేశము లోనికి చెరగొని పోయి, గోజాను నది దగ్గరనున్న హాలహు మరియు హాబోరు అను స్థలములందును మాదీయుల పట్టణములలోను వారిని ఉంచెను (2 రాజులు 17:1–6; చూడు 18:10, 11).

ఇతని పరిపాలన ప్రారంభములో, అష్షూరు రాజైన షల్మనేసరు Vకి పన్ను చెల్లిస్తూ, రాజభక్తిగల పాలిగాడివలె హోషేయ ఉన్నాడు. అయినప్పటికి, సరైన సమయము అనుకొన్నప్పుడు అప్పటి ఐగుప్తు రాజైన సో నుండి సహాయాన్ని వెదకుట ద్వారా అష్షూరు కాడిని విసరివేయాలని ప్రయత్నించాడు. అష్షూరు రాజు ఇతని కుట్రను గూర్చి విన్నప్పుడు, అతడు దేశము మీదికి దండెత్తి వచ్చి, రాజును సంకెళ్లతో బంధించి, షోమ్రోనును ముట్టడించాడు. సర్గాన్ II ముట్టడిని పూర్తి చేసి, దేశాన్ని జయించి దాని ప్రజలను చెరపట్టుకు పోయాడు.

ఇశ్రాయేలు చివరి రాజు పేరు "హోషేయ" అనగా "రక్షణ"[8] అని ఉండటం హాస్యాస్పదముగా ఉన్నది. హోషేయ ఏమైనా కావచ్చు కాని దేశానికి రక్షకుడు. రక్షకుడు కాదుగాని అతడు నాశనకారుడు; అతని ముందు రాజు ప్రారంభించిన నాశనాన్ని ఇతడు సంపూర్తి చేశాడు. ఇశ్రాయేలు దాని దుష్ట రాజులను బట్టి నాశనమయింది!

### ఐదుగురు రాజుల శకపు సంగ్రహము

ఇశ్రాయేలు చివరి ఐదుగురు రాజుల పాలనను రెండవ రాజుల గ్రంథకర్త ఇరవై నాలుగు వచనాలలో సంక్షేపించాడు. ఆ ఐదుగురు రాజుల యుగం ఎలా ఉంది?

(1) *పైకెత్తబడిన రాజకీయ, మరియు సాంఘీక శకము.* ఐదుగురు రాజులలో నలుగురు, తమ ముందున్న రాజులను హత్య చేసి, హింసతో రాజులయ్యారు. పెకహ్యా మాత్రమే తన తండ్రి సింహాసనాన్ని అధిష్టించుట ద్వారా రాజయ్యాడు. కేవలం వారిలో ఒక

రాజు – మెనహేము – సహజ మరణం మరణించుట ద్వారా తన పాలనను ముగించాడు. షల్లూము, పెకహ్యా మరియు పెకహు హత్యచేయబడ్డారు, హోషేయ మాత్రం అష్షూరు రాజు ద్వారా ఖైదు చేయబడ్డాడు. ఇది కుట్రల కాలము (చూడు 2 రాజులు 15:10, 15, 25, 30; 17:4). మొత్తం మీద ఐదుగురు రాజుల నలభై ఒక్క సంవత్సరము కంటె, ఎక్కువ పరిపాలించలేదు (తక్కువ కూడ కావచ్చును).[9] షల్లూము పాలన ఒక నెల మాత్రమే జరిగింది. తరచుగా రాజులు మారటం, ఇశ్రాయేలు ప్రభుత్వము యొక్క అస్థిరతను సూచిస్తుంది.

(2) *ఇశ్రాయెలు అధిపత్య కాలము, అష్షూరు ద్వారా రాజ్యము నాశనము చేయుటతో అంతమయింది.* యెహోయాషు మరియు యరొబాము II ద్వారా నిర్మింపబడిన గొప్ప రాజ్యము, యెరొబాము II మరణము తరువాత పతనమయింది. చివరి ఐదుగురు ఇశ్రాయేలు రాజులలో ముగ్గురికి అష్షూరుతో సంబంధాలు ఉన్నాయి. ఇశ్రాయేలు జోలికి రాకుండా ఉండుటకు మెనహేము, అష్షూరు రాజైన తిగ్లత్పిలేసెరు III కప్పము చెల్లించాడు (2 రాజులు 15:19, 20). పెకహు పాలనలో తిగ్లత్పిలేసెరు దేశములో కొంత భాగాన్ని పట్టుకొన్నాడు (15:29). హోషేయ, షల్మనేసెరు Vకు దాసుడై పన్ను ఇచ్చువాడాయెను (17:3) అయితే, తరువాత అష్షూరు రాజుకు విరోధంగా తిరుగుబాటు చేయుటకు చూచాడు. ఈ చర్య అష్షూరుకు కోపము తెప్పించి, రాజును బంధించి రాజ్యము నాశనము చేయుటకు కారణమయింది (17:4–6). దక్షిణ రాజ్యమైన యూదా చివరి రోజులలో ఐగుప్తు మరియు బబులోనుకు పన్ను కట్టు రాజ్యముగా ఉన్నట్లు (ఒక శతాబ్దం కన్న ఎక్కువ), ఇశ్రాయేలు కూడ దాని చివరి దినాలలో – కనీసం మెనహేము పాలన నుండి – ఇశ్రాయేలు అష్షూరుకు కొద్దో గొప్పో పన్ను కట్టు రాజ్యముగానే ఉంది.

(3) *ఆత్మీయ విశ్వాస త్యాగపు కాలము.* ఇశ్రాయేలు రాజులు తామే భయంకరమైన పాప దోషాలను కలిగియున్నారు. ఐదుగురిలో ముగ్గురు యరొబాము I అడుగు జాడలలో నడచినట్లు లేఖనాలు స్పష్టంగా చెబతున్నాయి. మెనహేమును గూర్చి ఇలా చెప్పబడినది, "... నెబాతు కుమారుడైన యరొబాము చేసిన పాపములను విడువక అనుసరించుచు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను" (2 రాజులు 15:18). దాదాపు ఇలాంటి వాక్యాలే పెకహ్యా గురించి (15:24), పెకహు గురించి (15:28) చెప్పబడ్డాయి. హోషేయను గురించి గ్రంథం "అతడు తన పూర్వికులైన ఇశ్రాయేలు రాజుల చెడుతనమే జరిగించెను" (17:2)[10] అని చెబుతుంది. ఒక్క నెల మాత్రమే – పరిపాలించిన షల్లూముపై గ్రంథం తీర్పు చెప్పలేదు, అయితే, ఇతరులకంటె, అతడు మంచి వాడని మనం అనుకోరాదు. దీనికి తోడు, అనేకమంది రాజులు కుట్రలు రహస్య హత్యలలో పని కలిగియున్నట్లు మనం తెలుసుకొంటాము. ముఖ్యంగా మెనహేము గర్భిణుల పట్ల ఘోరమైన దుర్మార్గం జరిగించినట్లు చెప్పబడినది (15:16). మరో విధంగా చెప్పాలంటె, ఈ ఐదుగురు విగ్రహారాధికులు, హంతకులు అయిన రాజులు ద్వారా విశ్వాస భ్రష్టత్వం తగ్గలేదు కాని ఇంకా పెరిగింది!

(4) *జాతి పాపముల యొక్క ఫలితంగా దేశము నాశనమయ్యే స్థితికి వచ్చిన శకము.* ఇశ్రాయేలు ఎందుకు నాశనమయింది? అష్షూరు బలమైనదై, ఇశ్రాయేలు బలహీనమైనందుకా? దేవుడు తన ప్రజలను నాశనం చేయుటలో ఆనందించినందుకా? కాదు, ప్రజలు దేవుని విడిచి పెట్టినందున, వారికి నాశనం సంభవించింది. ఉత్తర రాజ్యంపై అష్షూరు విజయాలను వివరించిన తరువాత రెండవ రాజుల గ్రంథకర్త ఇశ్రాయేలీయుల నాశనమునకు కారణాలను

ఇస్తూ పోయాడు:

> ఎందుకనగా ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములో నుండియు, ఐగుప్తు రాజైన ఫరో యొక్క బలము క్రింద నుండియు, తమ్మును విడిపించిన తమ దేవుడైన యెహోవా దృష్టికి పాపము చేసిన ఇతర దేవతలయందు భయభక్తులు నిలిపి తమ యెదుట నిలువకుండ యెహోవా వెళ్ళగొట్టిన జనముల కట్టడలను ఇశ్రాయేలు రాజులు నిర్ణయించిన కట్టడలను అనుసరించుచు ఉండిరి (2 రాజులు 17:7, 8).

ఆ తరువాత రచయిత వారి నాశనానికి కారణాలను విస్తృతంగా వివరించాడు. అతడు ఇలా చెప్పాడు (ఎ) ఇశ్రాయేలీయులు, వారిని హెచ్చరించుటకు పంపబడిన ప్రవక్తల మాటలు వినుటకు తిరస్కరించారు (17:13, 14), (బి) వారు దేవుని న్యాయ విధులను తిరస్కరించారు. మరియు వారి కొరకు "పోత పోసిన విగ్రహాలు" తయారు చేసుకొన్నారు (ముఖ్యంగా యరొబాము I చేసిన రెండు దూడలు 17:16), మరియు (సి) వారు తమ పిల్లలను బలి ఇచ్చి, సోదె చెప్పుటలో అభ్యాసం కలిగి యున్నారు (17:17). "కాబట్టి, యెహోవా ఇశ్రాయేలునందు బహుగా కోపించి, తన సముఖములో నుండి వారిని వెళ్ల గొట్టెను. గనుక యూదా గోత్రము గాక మరి యే గోత్రమును శేషించియుండలేదు" (17:18). మరో విధంగా చెప్పాలంటె, దేవునికి మరోదారి లేక ఇశ్రాయేలయులను నాశనం చేశాడు. ఇశ్రాయేలీయులు ఎంతో కాలం పాపంలో పడి ఉన్నారు మరియు వారి అవిశ్వాసమలో ఎంతో కాలం విడువకుండ ఉన్నారు అందువలన దేవుని పవిత్ర స్వభావం ఆయన జాతిని నాశనం చేయునట్లు అధికార పూర్వకంగా కోరినది.

## మన కొరకు పాఠాలు

### మారుమనస్సు పొందుటకు తిరస్కరించుట

*మన జీవితాలలో పాపపు స్వభావాన్ని మార్చుకోవాలి!* మరొక సందర్భానికి సంబంధించి పౌలు ఇశ్రాయేలీయులను గూర్చి వ్రాస్తూ, "... వారిలో కొందరివలె [ఇక్కడ అందరు] విగ్రహారాధికులై ఉండకుడి" (1 కొరింథీయులుకు 10:7ఎ) అన్నాడు. మనము ఉత్తర రాజ్యపు రాజుల మరియు ప్రజల భక్తిహీన క్రియలను అనుసరింప కూడదు అవి ఇతర దేవతల వైపు తిరుగుట, దేవుని ఆజ్ఞలకు విధేయత చూపుటలో తప్పిపోవుట, మరియు నీతి బాహ్యమైన అభ్యాసాలు చేయుట.

*పాప ఫలితము మరణమని మనం గుర్తించాలి!* ఈ సత్యం పాత నిబంధన గ్రంథమంతట నొక్కి చెప్పబడినది: పాప ఫలితం – పాపానికి జీతము – మరణం (చూడు రోమీయులకు 6:23ఎ)! గలతీయులకు 6:7 ఇలా చెబుతుంది, ... "మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును" (గలతీయులకు 6:7బి). ఎవరైనా ఇతరులను హింసించాలని శోధింపబడినట్లయితే, తమ ముందున్న రాజులను రహస్య హోత్య చేసి, తామే రహస్య హత్యకు గురైన ఇశ్రాయేలు రాజులను గుర్తుంచుకోవాలి. కత్తి పట్టిన వాడు (లేక హింసించువాడు) కత్తితోనే చస్తాడు (తానే హింసకు గురౌతాడు) (చూడు మత్తయి 26:52).

దేవుడు పరిపూర్ణ పరిశుద్ధుడు మరియు సంపూర్ణమైన న్యాయాధిపతి; పాపమును శిక్షించకుండా ఆయన విడిచిపెట్టడు! ప్రజలకు మార్పు చెందుటకు అవకాశమిస్తూ ఆయన శిక్షను వాయిదా వేయవచ్చును (2 పేతురు 3:9), కాలక్రమములో ఆయన పాపమును శిక్షించి, మారుమనస్సు పొందని పాపులను నాశనం చేస్తాడు!

*పాపక్షమాపణ సాధ్యమే అని మనం గుర్తించవలెను!* మనం మన పాపాల ద్వారా ఖండింపబడుట కనుగొన్నట్లయితే, తప్పించుకొనే మార్గం ఉంది. దేవుడు పాపాలను క్షమించగలడు, క్షమిస్తాడు! ఇశ్రాయేలీయులు పాపము చేసినందుకు నాశనము కాలేదు; అందువలవ వారు శిక్షింపబడ్డారు. దానికి బదులు వారు, "విశ్వాసఘాతుకులై తమ పితరులు ముష్కరులైనట్లు తాము ముష్కరులైరి" (2 రాజులు 17:14). ప్రజలు దేవుని ప్రవక్తల మాటలు వినకపోయారు మరియు వారి పాపముల నుండి మారుమనస్సు పొందక పోయారు. కాబట్టి, వారు నాశనం చేయబడ్డారు! అదే విధంగా, వారి నాశనమునకు కారణమయ్యే పాపమును నేడు ప్రజలు చేస్తారు అనేది ఒక్కటే సత్యం కాదు; సత్యమేమంటే, మారుమనస్సు పొందమను దేవుని ఆజ్ఞను వినక తిరస్కరించటమే, వారి నాశనానికి కారణం! ఎవరైతే దేవుని దూతల మాటలు విని మారుమనస్సు పొందారో, వారు ఎలాంటి పాపాలు చేసినప్పటికి క్షమింపబడ్డారు.

---

సూచనలు

[1]షల్లూము క్రీ.పూ. 752లో పరిపాలించాడు. [2]మనహేము క్రీ.పూ. సుమారు 752 నుండి 742 వరకు పరిపాలించాడు. [3]తిగ్లత్పిలేసెరుకు III (Pul) "పుల్" అనేది మరొక పేరు. (R. D. Patterson and Hermann J. Austel, "1, 2 Kings" in *The Expositor's Bible Commentary,* vol. 4, *1 Kings-Job* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1988] 236). [4]పెకహ్యా క్రి.పూ. 742 నుండి 740 వరకు పరిపాలించాడు. [5]"అర్గోబు," "అరీహేను" లను గూర్చిన సూచన ఏమంటే, వారు ఇద్దరు వ్యక్తులు మరియు పెకహ్యాకు దేహసంరక్షకులుగా ఉండి, రాజకీయ అధికారాన్ని కూలద్రోసే క్రమములో అతనితో కూడ మరణించారు. అయినప్పటికి, ఈ రెండు మాటలకు ఇతర అర్థాలు కూడ సాధ్యమే. (Patterson and Austel, 238.) [6]పెకహు పాలన క్రీ.పూ. సుమారు 752–732 మధ్య సూచించబడినది. [7]హోషేయ సుమారు క్రీ.పూ. 732–722 మధ్య పరిపాలించాడు. [8]Joan Comay, "Who's Who in the Old Testament," in Jona Comay and Ronald Brownrigg, *Who's Who in the Bible* (New York: Bonanza Books, 1971) 154. "Joshua" అనేది "Hoshea" అను పేరుకు మరో రూపము, మరియు ఆ పేరు గ్రీకులో "Jesus" (యేసు). [9]శకానికి సంబంధించిన కాలనిర్ణయము అనిశ్చయం ఎందుకంటె, రెండు – రాజ్యాలలో వివిధ రాజులకు ఇవ్వబడిన తారీఖులో ఏక కాలములో చూచుట కష్టము. ఈ సమస్యకు పాక్షిక వివరణ, పెకహు ఇరవై సంవత్సరముల పాలన ఇశ్రాయేలు మొత్తం మీద కాకుండ కొద్ది భాగము మీద అయి ఉండవచ్చును అని నమ్ముట ద్వారా అందించబడుతుంది. అలాగైతే, ఐదగురు రాజుల పరిపాలన కాలమంతటిని పరిగణింప తగినంతగా తగ్గించవలసి ఉంటుంది. (Patterson and Austel, 238-39.) [10]హోషేయ మరియు అతని ముందున్న రాజులపై ప్రకటింపబడిన తీర్పులకు మధ్య, ఒక వేళ హోషేయ బంగారు దూడల ఆరాధనను అతనికి ముందున్న రాజులు చేసినట్లు వ్యాప్తి చేసి ఉండక పోవచ్చును, అష్షూరీయులు బంగారు దూడలను తీసుకుపోయి ఉన్నారు కాబట్టి, అతడు బంగారు దూడల ఆరాధన చేసి యుండక పోవచ్చును. Herbert Lockyer లో ఈ ఉద్దేశమే చెప్పబడినది, *All the Kings and Queens of the Bible* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1961), 168. (హోషేయ 10:5, 6.)